ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.12.02.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోల్స్ రాయల్స్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి టుఫన్ ఎర్జిన్ బిల్జిక్ తో సమావేశమయ్యారు.

2. లోక్‌సభలో నిరాధారమైన ఆరోపణలు చేసి సభను తప్పుదారి పట్టించినందుకు రాహుల్ గాంధీపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును ప్రవేశపెడతామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

3. బంగ్లాదేశ్ లో ఈ రోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఆ దేశ జాతీయ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.

4. ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ లో ఈరోజు సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, నమీబియాతో తలపడనుంది.

-------------------------

**PM- ROLLS-ROYCE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోల్స్ రాయల్స్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి టుఫన్ ఎర్జిన్ బిల్జిక్ తో సమావేశమయ్యారు. మన దేశ వినూత్న యువత భాగస్వామ్యంతో భారత్ లో ఆ సంస్థ కార్యకలాపాలు వేగవంతం చేయడంలో చూపుతున్న ఆసక్తిని స్వాగతిస్తున్నామని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**RIJIJU-RAHUL GANDHI**

బడ్జెట్ చర్చ సందర్భంగా లోక్‌సభలో నిరాధారమైన ఆరోపణలు చేసి సభను తప్పుదారి పట్టించినందుకు రాహుల్ గాంధీపై ప్రభుత్వం సభ హక్కుల ఉల్లంఘన నోటీసును పెడతామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కూడా రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని కిరణ్ రిజిజు మీడియాతో అన్నారు. రాహుల్ ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే తీవ్రమైన ఆరోపణలు చేశారని రిజిజు పేర్కొన్నారు. లోక్‌సభ రాజ్యసభలలో వ్యవహారాలు నిర్వహించే పద్ధతులకి సంబంధించి చాలా స్పష్టమైన నియమాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సభలో తాను చేసిన అంశాలను ప్రామాణీకరించాలని తాను అభ్యర్థించానని రిజిజు అన్నారు. రాహుల్ గాంధీ ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మంత్రి హర్దీప్ సింగ్ పూరిపై ఆరోపణలు చేయడాన్ని కూడా మంత్రి విమర్శించారు. ఇది తీవ్రమైన హక్కుల ఉల్లంఘన అని, ప్రభుత్వం స్పీకర్‌కు దీనికి సంబంధించి అవసరమైన నోటీసును అందజేస్తుందని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకుడు బడ్జెట్ పై చర్చకు పనికి వచ్చే, చెప్పుకోదగ్గ సహకారమేది అందించలేదని ఆయన ఆరోపించారు.

**S/B – KIRAN RIJIJU**

**NSD**

-------------------------

**RAHUL GANDHI**

అంతకుముందు నిన్న లోక్‌సభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు, ఇటీవలి వాణిజ్య ఒప్పందం విషయంలో భారత్ అమెరికా ఒత్తిడికి లొంగిపోయిందని ఆరోపించారు. ఈ ఒప్పందం అమెరికాకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందని, భారత్ కు ఎటువంటి స్పష్టమైన ప్రయోజనాలను

చేకూర్చలేదని ఆయన పేర్కొన్నారు. సమకాలీన ప్రపంచ సవాళ్లను లేదా శ్రామిక శక్తిపై కృత్రిమ మేధస్సు  చూపబోయే ప్రభావాన్ని పరిష్కరించడంలో  సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ విఫలమైందని రాహుల్ గాంధీ వాదించారు.

ఇదిలా ఉండగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో అన్ని నిర్ణయాలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నామని  వారి ప్రయోజనాలు సురక్షితంగా ఉన్నాయని రాహుల్ గాంధీ ఆరోపణపై స్పందిస్తూ, కేంద్ర వాణిజ్య  పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ హామీ ఇచ్చారు.

**S/B - PIYUSH GOYAL**

**NSD**

------------------------

**MORN. BANGLADESH-POLL**

బంగ్లాదేశ్ లో ఈ రోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఆ దేశ జాతీయ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోలింగ్ ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుంది. మొత్తం 299 నియోజకవర్గాల్లో 42 వేల 779 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఎన్నిక జరుగుతుంది. 12 కోట్ల 77 లక్షల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు అక్కడి ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఎన్నికలతో పాటు జులై చార్టర్ పేరిట కీలకమైన రాజ్యాంగ, సంస్థాగతమైన సంస్కరణలకు సంబంధించి ప్రజల అనుమతి కోరుతూ రిఫరెండం కూడా జరగనుంది. ఈ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా సైన్యం సహాయంతో 9 లక్షల 50 వేల మందిని వినియోగిస్తున్నారు.

**NSD**

------------------------

**VANDE MATRAM- GOVT**

భారత జాతీయ గేయం, వందేమాతరం ఆలాపన పై ప్రభుత్వం వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేసింది, జాతీయ గేయం, జాతీయ గీతాన్ని కలిసి ఆలపించాల్సి వచ్చినప్పుడు అధికారికంగా గుర్తించిన ఆరు చరణాలను ముందుగా పాడాలని ఆదేశించింది. రాష్ట్రపతి రాక, జాతీయ జెండా ఆవిష్కరణ గవర్నర్ల ప్రసంగాలు వంటి ముఖ్యమైన రాష్ట్ర సందర్భాలలో పూర్తి ఆరు చరణాలను ఆలపించాలి లేదా ప్లే చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం, రాష్ట్ర అధికారిక కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలలో రాష్ట్రపతి లేదా గవర్నర్ రాక, నిష్క్రమణల సమయాలలో అధికారికంగా గుర్తించిన జాతీయ గేయాన్ని ప్లే చేయాలి. రాష్ట్రపతి ఆకాశవాణి, దూరదర్శన్ లలో జాతిని ఉద్దేశించి ప్రసంగించే ముందు తర్వాత, జాతీయ పతాకాన్ని కవాతుకు తీసుకువచ్చినప్పుడు కూడా ఈ గేయాన్ని ప్లే చేయాలి.

**NSD**

------------------------

**MINES - EXPLORATION LICENCE**

గనుల మంత్రిత్వ శాఖ ఖనిజాల అన్వేషణ లైసెన్స్ బ్లాకుల 2వ విడత వేలాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించనుంది. ఖనిజ అన్వేషణను బలోపేతం చేయడం, దీర్ఘకాలిక భద్రతను పటిష్ట పరచడం, ముఖ్యంగా కీలకమైన, భూగర్భం లోతుల్లో ఉన్న ఖనిజాలకు వేలం వెయ్యటం ప్రభుత్వ లక్ష్యంగా ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి, మంత్రిత్వ శాఖ వరిష్ట అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు ఇతర కీలక భాగస్వాముల ప్రతినిధులు వేలంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) నెక్స్ట జనరేషన్ డిజిటల్ పోర్టల్‌ను కూడా మంత్రిత్వ శాఖ ఆవిష్కరిస్తుంది. ఈ సంవత్సరం మార్చిలో గోవాలో మొదటి విడత వేలం విజయవంతంగా అమలవటంతో 2వ విడత వేలాన్ని ప్రారంభిస్తున్నారు. మొదటి

విడతలో అరుదైన భూమూలకాలు, జింక్, డైమండ్, రాగి  ప్లాటినం  వర్గానికి చెందిన మూలకాలతో సహా సహా 13 అన్వేషణ లైసెన్స్ బ్లాకుల వేలం జరిగింది.

**NSD**

------------------------

**G. KISHAN REDDY**

ఇదిలా ఉండగా తెలంగాణలో తగిన ప్రణాళిక నిధులు లేకుండా కొత్త మున్సిపల్ కార్పోరేషన్ల ఏర్పాటును ప్రకటించినందుకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో  నిన్న మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని, విబిజి రామ్ జీ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు గ్రామీణులును దూరం చేస్తుందని ప్రయోజనాలు అందకుండా  చేస్తుందని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసి డబ్బు పంపిణీ చేసిందని రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సి. రామచంద్రరావు,  ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

------------------------

**ADD. REV. NT.ICC MEN'S T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ లో ఈరోజు సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, నమీబియాతో తలపడనుంది. కాగా ఉదయం 11 గంటలకు బాలగొల్లాలోని తమ సొంత వేదికపై శ్రీలంక, ఒమన్‌తో తలపడనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ముంబైలోని వాంఖడే స్టేడియంలో నేపాల్, ఇటలీతో తలపడనున్నాయి.

**NSD**

------------------------

**CBSE - OSM**

ఈ సంవత్సరం నుండి క్లాస్ 12 జవాబు పత్రాల మూల్యాంకనంలో ఆన్ స్క్రీన్ మార్కింగ్ (OSM) విధానాన్ని అమలు చేయనున్నట్లు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ CBSE తెలిపింది. కాగా క్లాస్ 10 జవాబు పత్రాల మూల్యాంకనం మునుపటి లాగనే భౌతికంగా జరుగుతుందని బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి సన్యం భరద్వాజ్ తెలిపారు. బోర్డు పనితీరును మరింత ప్రభావవంతంగా పారదర్శకంగా చేస్తున్న కృషిలో భాగంగా క్లాస్ 12 జవాబు పత్రాల మూల్యాంకనంలో OSM విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ విధానంలో సమన్వయం మెరుగవడంతో పాటు, మానవ జోక్యాన్ని తగ్గించి టోటల్ చేయడంలో నెలకొన్న తప్పులను తొలగిస్తుందని భరద్వాజ్ పేర్కొన్నారు.

**NSD**

------------------------

**UPSC- CORRECTION WINDOW**

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (CSE), 2026 ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (IFoS) పరీక్ష, 2026 కోసం దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు వాటిలో తప్పులను సరిదిద్దుకోవడానికి, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) మూడు రోజుల దిద్దుబాటు విండోను ఒకేసారి ప్రారంభించనుంది. దీంతో అభ్యర్థులు తమ వివరాలను సవరించడానికి వర్తించే విధంగా సాధారణ దరఖాస్తు ఫారమ్, పరీక్ష దరఖాస్తు ఫారాలలో అవసరమైన దిద్దుబాట్లు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది.

**NSD**

------------------------

**ADD. REV. NT.ICC MEN'S T20 WORLD CUP**

Tomorrow, India will take on Namibia at Arun Jaitley Stadium, Delhi at 7 p.m. Sri Lanka will play Oman at their home venue in Balagolla at 11 a.m., and Nepal will clash with Italy at Wankhede Stadium in Mumbai at 3 p.m.

**VANDE MATRAM- GOVT**

The government has issued detailed guidelines on the observance of India's National Song, Vande Mataram, directing that all six stanzas of the official version must be rendered first whenever the National Song and the National Anthem are performed together. According to the Union Home Ministry, the full six-stanza version is to be sung or played on key state occasions such as the arrival of the President, the unfurling of the National Flag, and addresses by Governors, among other formal events. Under these directions, the official version of the National Song shall be played on the occasion of Civil Investitures, upon arrival and departure of the President and Governor at formal State functions and other functions organised by the Government. It should also be played immediately before and after the President addresses the Nation over All India Radio-Akashvani and Television, and when the National Flag is brought on parade. The Ministry further added that people present at assemblies where the national song is performed must stand in an attention posture.

**G. KISHAN REDDY**

Union Minister G. Kishan Reddy criticized the Congress government for announcing the creation of new municipal corporations without adequate planning & funds. Addressing Media conference here today at BJP office, Hyderabad, he stated that this decision is a violation of the election code of conduct and will deprive villagers of benefits from various central government schemes like G Ram G. Mr Reddy accused the Congress government of misusing power and distributing money during the municipal elections. He expressed satisfaction over the party s performance in Municipal elections. BJP State President, C. Ramachandra Rao and other leaders participated in the conference.

**MINES - EXPLORATION LICENCE**

The Ministry of Mines will launch the 2nd Tranche of Auction of Exploration Licence Blocks in New Delhi tomorrow. The Ministry said that the auction aims at strengthening mineral exploration and ensuring long-term mineral security, particularly for critical and deep-seated minerals. Union Coal and Mines Minister, G. Kishan Reddy, along with senior officials of the Ministry and representatives from State Governments, industry, and other key stakeholders, will be present at the event. On the occasion, the Ministry will also unveil the Next Generation Digital Portal of the Geological Survey of India (GSI). The portal brings together data acquisition, analysis, visualisation and dissemination on a single cloud-enabled platform. The 2nd Tranche of Exploration Licence auctions are being launched following the successful rollout of the first tranche at Goa in March this year. The first tranche covered 13 Exploration Licence blocks, including Rare Earth Elements, Zinc, Diamond, Copper and Platinum Group Elements.

**RIJIJU-RAHUL GANDHI**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju said that the government will move a privilege notice against Rahul Gandhi for misleading the house for making baseless statements in the Lok Sabha during the Budget discussion.Talking to Media Kiren Rijiju said Rahul Gandhi has also made useless and false allegations against the Prime Minister Narendra Modi. Mr Rijiju noted that on what basis, Mr Rahul has made a serious allegation without giving any notice. He further stated that there are very clear-cut rules of procedure and conduct of business in the Lok Sabha and Rajya Sabha to substantiate the allegations. Mr Rijiju said that he has requested Rahul Gandhi to authenticate the points he has made in the House. The Minister also criticized Rahul Gandhi for making allegations against Minister Hardeep Singh Puri without giving any notice. He added that it is a serious breach of privilege and the government will move the necessary notice with the Speaker. He alleged that the leader of Opposition did not make any useful substantive contribution to the Budget Discussion.

**S/B - KIREN RIJIJU**

**RAHUL GANDHI:**

Opposition leader Rahul Gandhi sharply criticized the central government during the Lok Sabha budget debate today, alleging that India succumbed to American pressure regarding a recent trade agreement. He claimed the deal exclusively benefits the United States, offering no tangible advantages to India. Gandhi further argued that the presented budget fails to address contemporary global challenges or the potential impact of artificial intelligence on the workforce. According to him, the fiscal plan does not adequately reflect the changing economic realities facing the nation.

Reacting to Rahul Gandhi's allegation on India-US Trade deal, Union Commerce and Industry Minister Piyush Goyal assured that all decisions were taken keeping in mind the welfare of farmers and their interests are secured.

**S/B- PIYUSH GOYAL**

**UPSC- CORRECTION WINDOW**

Union Public Service Commission (UPSC) will open a three-day correction window as a one-time measure for aspirants or candidates to rectify mistakes in the application forms submitted for the Civil Services Examination (CSE), 2026 and Indian Forest Service (IFoS) Examination, 2026. The Correction Window will provide candidates an opportunity to edit their details and make necessary corrections in the Common Application Form and the Examination Application Form, as applicable. UPSC, in a statement, said that the three-day Correction Window will open after the closing of the online application process. Detailed instructions regarding the exact dates and scope of permissible corrections will be notified on the Commission’s website in due course.

**MK MP-II 12.02.2026**

**MORN. BANGLADESH-POLL**

In Bangladesh, polling will be for national parliamentary election today amid tight security. Polling will begin from 7:30 this morning and it will continue till 4:30 in the evening at 42,779 centres across 299 constituencies. Polling in Sherpur-3 has been postponed following the death of a candidate. According to the Election Commission, 12.77 crore voters are eligible to vote.

Alongside the parliamentary polls, a referendum will seek public approval for key constitutional and institutional reforms under the proposed "July Charter."

In a televised address, Chief Election Commissioner AMM Nasir Uddin urged citizens to vote peacefully and accept the results, warning that any untoward incident would be dealt with firmly. Nearly 958,000 law enforcement personnel, supported by the army, have been deployed nationwide.

<><><> **NAVALSANG PARMAR/CB/0500HRS**

**MK MP-I 12.02.2026**

**CBSE - OSM**

The Central Board of Secondary Education (CBSE) will implement on-screen marking (OSM) for evaluation of Class 12 answer books from this year. However, evaluation of class 10 answer books will continue in physical mode as before.

CBSE Examination Controller Sanyam Bhardwaj said that the board has decided to introduce On-Screen Marking (OSM) for the evaluation of class 12 answer books beginning with this year examination in its continuous effort to enhance efficiency and transparency. The official explained the move will improve coordination and reduce manual intervention, besides eliminating totalling errors.CBSE conducts class 10 and class 12 board examinations annually in India and across 26 countries, catering to nearly 46 lakh students

**CHIRAG/PTI/0545HRS**

**MK MP-I 12.02.2026**

**PM- ROLLS-ROYCE**

Prime Minister Narendra Modi met the Chief Executive Officer of Rolls-Royce, Tufan Erginbilgic. In a social media post, Mr Modi said that India welcomes Rolls-Royce's enthusiasm towards scaling up its activities in India and partnering with the innovative and dynamic youth of the nation.

**<><>PRIYA/ADITYA/cb/0523HRS**